మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 19 మార్చి 2025 పేజీలు 8

## దివ్యాంగ విద్యార్థులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మంగళవారం సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో సమగ్ర శిక్ష మరియు అలింకో వారు సంయుక్తంగా దివ్యాంగ విద్యార్థుల కొరకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కొరకు భవితా సెంటర్లలో ప్రత్యేకమైనటువంటి శిక్షణను ఇస్తున్నామని మిగతా 2లో

- గొంతు ఎండుతున్న కొన్నూరు ప్రజలకు నీళ్లు పోసేది ఎవరు..?
- నీళ్ల కోసం బిందెలు పట్టుకొని మైళ్ళ దూరం వెళ్తున్న మహిళలు, వృద్ధులు చిన్నారులు
- నీళ్ల కోసం రైల్వే ట్రాక్ దాటి వెళ్లడంతో రైళ్ళ నుంచి పొంచి ఉన్న ప్రమాదం
- స్పందించని మిషన్ భగీరథ అధికార యంత్రాంగం
- ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో బిందెలతో రోడ్డుపై నిరసన తెలుపుతున్న కొన్నూరు గ్రామ న్యూ కాలనీ వాసులు

# నీటి కట కట





**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం కొన్నూర్ గ్రామంలోని రైల్వే ట్రాక్ అవతల న్యూ కాలనీలో నీటి తీవ్రత చాలా కాలం నుండి ఉన్నది. ప్రభుత్వాలు మారిన సర్పంచులు మారిన న్యూ కాలనీవాసుల నీటి సమస్య మాత్రం పరిష్కారం దొరకడం లేదు. 215 ఇండ్లకు దాదాపుగా 800 నుండి 900 మంది జనాభా గల కాలనీలో 20 కేఎల్ ట్యాంకర్ వాటర్ సరిపోవడం లేదు ముందే ఇది ఎండాకాలం మనుషులకు, పశువులకు నీళు అందక జనాలు హరిగోశ పడుతున్నారు. నీళ్ల కోసం బిందెలు పట్టుకొని మహిళ దూరం నడిచి వెళ్లి రైల్వే ట్రాక్ దాటిపోయి నీళ్లు మెచ్చుకుంటున్నారు. రైల్వే ట్రాక్ దాటే క్రమంలో ఎక్స్ప్రెస్లు చాలా వస్తువు పోతుంటాయి బిందెలెత్తుకొని దాటడానికి ప్రమాదం పొంచి ఉంది. గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ ను అడగగా మిషన్ భగీరథ వాటర్ చిట్ట చివరన ఉండడంవల్ల నీరు అందలేక పోతుందని అంటున్నారు గ్రామపంచాయతీ మోటార్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు చిట్టచివరణ వాటర్ ట్యాంకు ఉన్నందున మిషన్ భగీరథ వాటర్ గ్రామపంచాయతీ మోటార్ల వాటర్ రెండూ కలిసి పోతున్నాయి. లోడు ఎక్కువ గా మోటార్లపై పడడంతో మోటార్లు కాలిపోయి స్టాటర్లు కాలిపోతే గ్రామపంచాయతీ తరపున సెక్రెటరీ వాటి రిపేర్ చేయించారు. దీనిపైన స్పందించి పై అధికారులకు తెలియజేయాలని పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ కు ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో మిగతా 2లో

## సమన్వయంతో సహాయక బృందాలు

- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లో 25వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు
- మరోసారి టన్నెల్ లోకి వెళ్ళిన కేరళకు చెందిన కడా వర్ డాగ్స్ స్క్వాడ్
- డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఎస్–ఎల్‌బీసీ టన్నెల్ లో 25వ రోజు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ తెలిపారు మంగళవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఎస్–ఎల్‌బీసీ టన్నెల్ లోని ప్రమాదం సంభవించిన ప్రదేశంలో కి ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు మంగళవారం ఉదయం కేరళకు చెందిన కడా వర్ డాగ్స్ స్క్వాడ్ టన్నెల్ లోకి వెళ్లినట్లు అధికారులు తెలిపారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలు పై సహాయక బృందాల ఉన్నతాధికారులతో మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షించి, సహాయక చర్యల వేగవంతానికి పలు సూచనలు చేసినట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ యొక్క ప్లాట్ ఫాం భాగాలని కత్తిరించే పనులు వేగంగా జరుగుతున్నాయని, సమాంతరంగా టిబిమ్ పై నున్న మట్టిని తొలగించే పనులు రెట్టింపు వేగంతో సహాయక బృందాలు పూర్తిస్థాయిలో 24 గంటలు సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. టిబిఎం ను కత్తిరించిన భాగాలను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ,లోకో ట్రైన్ ద్వారా బయటికి పంపిస్తున్నట్లు ,మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాల వారీగా సహాయక చర్యలు చేపడుతూ, సమన్వయంతో పనులు కొనసాగుతున్నాయని, తెలియజేశారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు టన్నెల్ ప్రమాద ప్రదేశాన్ని పరిశీలించి, భూగర్భ నిర్మాణం, భూస్థాయిల మార్పులు, మిగతా 2లో

## నర్వ మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

- విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి
- విద్యార్థులకు పలు సూచనలు అందించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నర్వ మేజర్ న్యూస్:** నారాయణ పేట జిల్లాలోని యాస్పిరేషన్ బ్లాక్ అయిన నర్వ మండలంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళ వారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్ళి పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారని, ఫ్రీ ఫైనల్ పరీక్షలు ఎలా రాశారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలను ప్రశాంతంగా రాయాలని, ఎండలు ఎక్కువగా ఉన్నాయని, విద్యార్థులు ఆరోగ్య పరమైన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. గతేడాది పాఠశాల ఉత్తీర్ణత శాతం 100 శాతం ఉందని, ఈ సారి కూడా వంద శాతం సాధించాలని, 10 జీపీఏ కూడా చాలా మంది విద్యార్థులకు రావాలన్నారు. పాఠశాల ఆవరణలో ఆరు బయట వంట చేస్తుండటంతో వంట గది ఉన్నా ఎందుకు బయట వండు తున్నారని,వంట గదిలో వండాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆమె సూచించారు. వంట గదిలో నిత్యావసర సరుకుల ను పరిశీలించిన కలెక్టర్ ఫాం ఆయిల్ ను వినియోగించ వద్దని ఆదేశించారు. పక్కనే ఉన్న ఆర్వో ప్లాంట్ ను చూశారు. ఆర్వో ప్లాంట్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఆర్వో ప్లాంట్ పరిసరాలను పరిశుభ్రంగా మార్చాలని, పారిశుధ్య కార్మికుల చేత పరిసరాలను శుభ్రం చేయించాలని పాఠశాల హెచ్ ఎం, ఎంఈవో రామకృష్ణ కు సూచించారు. పాఠశాలకు శానిటేషన్ నిధులు ఎన్ని మంజూరు అయ్యాయని పృశ్నించగా తమ పాఠశాలకు శానిటేషన్ నిధులు రాలేదని హెచ్ ఎం చెప్పడంతో వెంటనే కలెక్టర్ అక్కడి నుంచే జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు కు ఫోన్ చేసి మాట్లాడారు. నర్వ జెడ్పీ స్కూల్ కి శానిటేషన్ నిధులు ఎన్ని మంజూరయ్యాయి? మిగతా 2లో

## నీటి కటకట

(మొదటి పేజీ తరువాయి)



వినతి వినతి పత్రం అందించారు. ఫ్రెండ్స్ యువజన సంఘం తరఫున ప్రభుత్వం యంత్రానికి విజ్ఞప్తి చేయడం ఏమనగా రైల్వే ట్రాక్ న్యూ కాలనీలో 20 కేఎల్ వాటర్ ట్యాంక్ సరిపోవడం లేదు 800 నుండి900 ఉన్న జనాభాకు కనీసం 100 కేఎల్ వాటర్ ట్యాంకును నిర్మించాలని కోరుతున్నాము దీనిపైన మిషన్ భగీరథ డీఈ స్పందించాలి లేదంటే మహిళలను బిందెలతో తీసుకెళ్లి కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తాము వేసవికాలం ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలకు మంచి కష్టాలు తీర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు కన్వీనర్ సుంకాల కుర్మన్న, లీగల్ అడ్వైజర్ చెట్టు కింది కిరణ్, సింగిల్ విండో డైరెక్టర్ మురళి, ఆశన్న, డీలర్ కొండన్న, భాస్కర్, గుడిబండ్లరాములు, సురేష్, మొగిలన్న, విజయ్, వెంకటన్న, మహేష్, మహిళలు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు నియమకంపై హర్షం



**చారకొండ మేజర్‌న్యూస్:** భారతీయ జనత పార్టీ జిల్లా అధ్యక్షుడిగా అచ్చంపేట నియోజికవర్గం ఉప్పునుంతల మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన వేముల నరేందర్ రావు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కల్వకుర్తికి చెందిన దుర్గప్రసాద్, అచ్చంపేటకు చెందిన రేణయ్యలను బీజేపీ రాష్ట్ర అధిష్టానం సోమవారం నియమించడం పట్ల బీజేపీ గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ తోపాటు బీజేపీ మండల నాయకులు మంగళవారం మండల కేంద్రంలో హర్షం వ్యక్తం చేశారు. నరేందర్ రావు, దుర్గప్రసాద్, రేణయ్యల నియమకం పట్ల కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర బీజేపీ నాయకులకు బిజెపి గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పిఎసిఎస్ పాలకవర్గ సమావేశం



**గండీడ్ మేజర్ న్యూస్:** పిఎసిఎస్ చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పలకవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో క్రాప్ లోన్స్ రెన్యువల్స్ చేసుకోవాలని, మొండి బకాయిల రుణాలను రికవరీ చేయడానికి లీగల్ నోటీసులు ఇచ్చుట గురించి పాలకవర్గం తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు మమత ప్రదీప్ రెడ్డి,నర్సమ్మ, సత్యనారాయణ రెడ్డి,రాంరెడ్డి, దశరథ్ గౌడ్,దాంల నాయక్, చంద్రయ్య, వెంకటయ్య ,అశోక్ గౌడ్,బాలస్వామి,సీఈవో ఆశన్న, డిసిసిబి బ్యాంకు మేనేజర్ వెంకటయ్య, సూపర్వైజర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో సహాయక బృందాలు

(మొదటి పేజీ తరువాయి)



టన్నెల్ మట్టిపెళుసు స్థితి, నీటి ప్రవాహం, ప్రభావం, వంటి అంశాలపై అక్కడి భూగర్భ పరిస్థితులను విశ్లేషించారు. అధ్యయనం అనంతరం, వారు సహాయక చర్యలను మరింత సమర్థంగా ముందుకు తీసుకెళ్లేందుకు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారని, ప్రభుత్వ అధికారులు, రక్షణ సిబ్బంది, ఇంజినీర్లు, జియోలాజిస్టులు, అనుభవజ్ఞులైన రెస్క్యూ టీమ్‌లు సమన్వయంతో పని చేస్తున్నట్లు వివరించారు. అత్యాధునిక సాంకేతిక పరికరాలు, డ్రిల్లింగ్ మెషిన్లు, సెన్సార్లు, రోబోటిక్ పరికరాలు వంటి సాధనాలను వినియోగించి సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వ యంత్రాంగం, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీమ్, ఆర్మీ, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్,ర్యాట్ హోల్ మైనర్స్,కడావర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్,దక్షిణ మధ్య రైల్వే, జలవనరుల శాఖ, మరియు ఇతర సంబంధిత విభాగాలు ఒకటిగా పని చేస్తూ సహాయక చర్యలను మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు

# ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం

## - అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్ర నూతన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని 48 గంటల ధర్నాలో భాగంగా మంగళవారం పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్లు ఆయాలు కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలు ఇస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులకు అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు మరియు సిఐటియు నాయకులకు ఘర్షణ వాతావరణం నెలకొంది.. ఈ సందర్భంగా పోలీసులు కలగజేసుకొని సిఐటియు నాయకులను మరియు అంగన్వాడీ టీచర్లను పోలీస్ స్టేషన్కు తరలించారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం అంగన్వాడీలకు హామీ ఇచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని 48 గంటల సమ్మెలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నూతన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీలకు 18000 వేతనం ఇస్తామని కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 14 మాసాలవుతున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని ఆయన అన్నారు.. అందులో భాగంగా అంగన్వాడీల మొబైల్ సెంటర్ ల పేరుతో నూతన జాతీయ విద్యా విధానం పేరుతో అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి పూనుకున్నదని దీనివల్ల శిశు మరణాలు పెరిగి బాలింత మరణాలు పెరిగే అవకాశం ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అంగన్వాడీల 50 రెండేళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి సాధించుకున్న 13వేల వేతనాన్ని అవహేళన చేసే విధంగా అధికారులు మాట్లాడుతున్నారని జీతం ఇస్తున్నామని పేరుతో అంగన్వాడిల పట్ల అధికారులు చిన్న చూపు చూస్తున్నారు అని ఆయన ఈ సందర్భంగా అన్నారు.. మరొకవైపు అంగన్వాడీలకు గ్రాటిటీ చెల్లించాలని కోర్టులు తీర్పులిస్తే అమలు చేయని పాలకులు అంగన్వాడీలకు నిధులు తగ్గించి అంగన్వాడి వ్యవస్థనే విచ్ఛిన్నం చేయడానికి పూనుకున్నదని ఆయన సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం బడ్జెట్లో వెంటనే నిధులు పెంచి వారి సమస్యలు పరిష్కరించాలని లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు జిల్లా సహాయ కార్యదర్శి పొదీల రామయ్య జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్ ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నాగపూర్ మధు జిల్లా అంగన్వాడీ టీచర్లు చంద్రకళ ప్రభావతి రజియా సుచిత్ర జయమ్మ అంజనమ్మ రంజాన్ బి సుగుణ అలివేల వెంకటమ్మ భాగ్యమ్మ విజయలక్ష్మి యాదమ్మ కృష్ణవేణి అనిత విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారులి

## నర్వ మండలంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఎన్ని విడుదల చేశారో నివేదిక ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆ పాఠశాలలో అటల్ ఇన్నోవేషన్ మిషన్ (%ూ×వీ%) ద్వారా నీతి ఆయోగ్ ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులలో ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడానికి ఉద్దేశించబడిన అటల్ అటల్ టింకరింగ్ ల్యాబ్ (%ూ%) ను పరిశీలించారు. ల్యాబ్ లో అవసరమైన



పరికరాలు లేకపోవడం, ల్యాబ్ వినియోగించుకోక పోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడి నుంచే జిల్లా సైన్స్ అధికారికి ఫోన్ చేసి ల్యాబ్ కు అవరమైన పరికరాలను పంపించాలని ఆదేశించారు. ల్యాబ్ ను వినియోగంలోకి తీసుకురావాలని పాఠశాల హెచ్ ఎం కు ఆమె సూచించారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సైన్స్ ఉపాధ్యాయులు ల్యాబ్ ను వినియోగించుకుని విద్యార్థులలో ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించాలని తెలిపారు. ఆ తర్వాత కలెక్టర్ నర్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, అక్కడి ల్యాబ్, ప్రసూతి గది, ఇన్ పేషెంట్ వార్డును పరిశీలించి, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి గదిలో బేబి వార్మ్ యంత్రాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. వడ దెబ్బ తగలకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఆస్పత్రికి ఎన్ని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు వచ్చాయని అడిగారు. ఈడీడీ



క్యాలెండర్, నెలవారీ ప్రసవాల రిపోర్టు, ఓపీ రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మండలంలోని యాంకి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారుల విద్యా సామర్థ్యాలను కలెక్టర్ ప్రత్యేకంగా చూశారు. చిన్నారులతో పండ్లు, వాటి రంగుల పేర్లను చెప్పించారు. అభిజ్ఞ అనే ఐదేళ్ల చిన్నారి ఏ ఫర్ ఆపిల్ నుంచి జెడ్ ఫర్ జీబ్రా వరకు పదాలు చెప్పడంతో కలెక్టర్ అభిజ్ఞ ను ప్రత్యేకంగా అభినందించి పిల్లలందరికీ చాకెట్లు ఇచ్చారు. పక్కనే ఉన్న మోడల్ (కంటైనర్) అంగన్ వాడి కేంద్రాన్ని ప్రారంభించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని డి డబ్ల్యు ఓ జయను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, నర్వ తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, పిహెచ్ సీ వైద్యులు, ఎంపీఓ, ఎపీఓ ఆ మండల అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

దీనిని దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకొని తమ యొక్క విద్యార్థులను కచ్చితంగా భవిత సెంటర్కు పంపించి వారికి కావలసిన జీవన నైపుణ్యాలను నేర్పించుకోవాల్సిందిగా తెలియజేసినారు. ఇక నుండి వారానికి రెండు సార్లు భవితా సెంటర్లలో ఫిజియోథెరపీ సేవలు అందిస్తామని దీనిని కూడా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకొనవలెనని తెలిపినారు. దివ్యంగ విద్యార్థులు ఏ విషయంలో కూడా తక్కువ కాదని వారికి ప్రత్యేకమైనటువంటి నైపుణ్యాలు పుట్టుకతోనే వస్తాయని వారిలో గల సృజనాత్మకతను నైపుణ్యాలను గుర్తించి వెలికి తీస్తే వీరు చాలా ప్రతిభావంతులుగా మారుతారని తెలిపినారు. అంగ వైకల్యం కలిగిన ఎంతోమంది వారి యొక్క వైకల్యాన్ని జయించి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిరపడ్డారని ఈ సందర్భంగా తెలిపినారు కావున ఈ యొక్క శిబిరానికి వచ్చిన విద్యార్థులు అందరూ కూడా వారికి గల నైపుణ్యాలను గుర్తిరిగి వారికి జీవితంలో సరైన శిక్షణ ఇస్తే వారు కూడా మంచి స్థానంలోకి వెళతారని ఈ సందర్భంగా ఐఆర్పి లకు కలెక్టర్ గారు సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ యొక్క ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను ఓపికతో సహనముతో పెంచి పెద్ద చేయవలెనని ప్రభుత్వం ద్వారా వారికి వచ్చేటటువంటి ప్రోత్సాహకాలను విద్యార్థులకు అందేలా తగు చర్యలు తీసుకొని వారిని సరిగ్గా పోషించాలని సూచించినారు. గత ఆగస్టులో నిర్వహించిన అసెస్మెంట్ క్యాంపులో నుండి 183 మంది విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన సుమారు 16 లక్షల రూపాయల విలువైన సహాయ ఉపకరణాలను ఈరోజు కలెక్టర్ గారి చేతుల మీదుగా పంపిణీ చేసినారు పంపిణీ చేయబడిన పరికరాలు కాలిపర్స్, వినికిడి యంత్రములు, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, సిపి చైర్స్, ఎంఆర్ కిట్స్ మరియు రొలేటర్స్ విద్యార్థులకు అందివ్వడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భవితా సెంటర్లలో చదివే విద్యార్థులకు ఎన్టైటిల్మెంట్స్ స్టైఫండ్ ఎస్కార్ట్ అలవెన్సు రీడర్ అలవెన్స్ ఇస్తున్నామని, భవితా సెంటర్లలో వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ క్యాంపు స్పీచ్ థెరపీ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సేవలను ఉపయోగించుకొని విద్యార్థులకు భవిష్యత్తులో వారి జీవన నైపుణ్యాలను పెంపొందించుటకు కృషి చేయవలెనని తెలిపారు .పదవ తరగతి పరీక్షలలో కూడా ఈ విద్యార్థులకు ప్రత్యేకమైన సౌకర్యాలు కలవని వాటిని ఉపయోగించుకొని ఆయా పరీక్షలలో సులభంగా ఒత్తిడులు కావచ్చని తెలిపినారు దివ్యాంగ కారణం చేత ఏ విద్యార్థి కూడా పాఠశాలకు దూరం కాకూడదని ఈ సందర్భంగా తెలిపారు.విలీన విద్య సమన్వయకర్త మరియు సమగ్ర శిక్ష సీఎంవో బైకని బాలు యాదవ్ మాట్లాడుతూ ,ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రతి సంవత్సరం సమగ్ర శిక్ష మరియు అలింకో ఆధ్వర్యంలో అసెస్మెంట్ క్యాంపు నిర్వహించి విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైనటువంటి ఉచిత సహాయ ఉపకరణాలను పంపిణీ చేస్తున్నామని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ యొక్క ఉపకరణాలను సరిగ్గా వినియోగించుకొని విద్యార్థులకు గల వైకల్యాలను జయించి వారి లోపల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి వారి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిరపడడానికి తల్లిదండ్రులు కృషి చేయవలెనని విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష దుంకుడు శ్రీనివాస్ ,మహబూబ్నగర్ అర్బన్ మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ సింగ్, ఐఆర్పిలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్



**మద్దూరు మేజర్ న్యూస్.** కొత్తపల్లి మండలం భూనిడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఫేర్వెల్ పార్టీ కార్యక్రమంలో పాల్గొని 10వ తరగతి విద్యార్థులకి 70 పరీక్ష ప్యాడ్లను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేష్ సొంత ఖర్చుతో అందజేశారు, నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్ష రాయలన్నారు ప్రతిభ కనబరిచిన వారికి తన వంతు సహాయం చేస్తానన్నారు అదేవిదంగా మద్దూరు మండల%శీ% పల్లెర్ల గ్రామంలో మహేష్ అనే యువకుడు పరీక్ష రాసే విద్యార్థులకు 40 ప్యాడ్లు అందజేశారు

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా మొగిలి దుర్గప్రసాద్



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా కల్వకుర్తి పట్టణానికి చెందిన మొగిలి దుర్గాప్రసాద్ ను మంగళవారం బిజెపి రాష్ట్ర పార్టీ రెండవసారి నియమించింది. 1995 లో భారతీయ జనతా పార్టీలో చేరి ఎబివిపి లో జిల్లా, రాష్ట్రస్థాయిలో అనేక బాధ్యతలు నిర్వహించారు, బిజెపిలో పట్టణ ఉపాధ్యక్షుడిగా, మండల ప్రధాన కార్యదర్శిగా, యువమోర్చా ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, నాగర్ కర్నూల్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రెండు పర్యాయాలు బాధ్యతలు నిర్వహించారు, కల్వకుర్తి నియోజకవర్గం లో పార్టీ పటిష్టతకు కృషి చేశారు, సందర్భంగా మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణం నుండి రాష్ట్రస్థాయిలో బాధ్యతలు నిర్వహించడం సంతోష కరమన్నారు, నియమకానికి కృషి చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, తల్లోజు ఆచారికి, బిజెపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, రాబోయే రోజులలో బిజెపి అధికారంలోకి తేవడమే లక్ష్యంగా తన వంతుగా కృషి చేస్తానని దుర్గ ప్రసాద్ పేర్కొన్నారు.

## బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్ట్



**చారకొండ: మేజర్ న్యూస్** రాష్ట్రంలోని ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు నిరసనలు, ధర్నాలు, దీక్షలు చేయవద్దంటు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ధర్నా చేయాలని నిర్ణయం తీసుకున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తూ అరెస్టులు చేశారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర పిలుపు మేరకు ధర్నా కార్యక్రమంలో భాగంగా మంగళవారం చారకొండ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఎస్ఐ శంషుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్టేషన్ కి తరలించారు. సాయంత్రం వారిని సొంత పూచికత్తుతో వదిలిపెట్టారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండల యూత్ ప్రసిడెంట్ చింతపల్లి చండీశ్వర్డ్, కల్వకుర్తి మార్కెట్ మాజీ డైరక్టర్ గుండె యాదగిరిగౌడ్, మాజీ సర్పంచ్ సవారి జంగయ్యగౌడ్, నాయకులు కేశమోని మధుగౌడ్, జెల్ల కృష్ణగౌడ్, పల్చ ప్రశాంత్ గౌడ్, చింతపల్లి మధుగౌడ్ తదితరులున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం : అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్** కుత్నేపల్లి గ్రామ పంచాయతీలోని బోడగుట్ట తండాకు చెందిన అంగోత్ ఎ ా నీ ్మ బాయి(72)అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

# పది పరీక్షల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

### -60 కేంద్రాల్లో పరీక్షలకు హాజరుకానున్న 10,598 మంది విద్యార్థులు

### -విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు వీలుగా ఏర్పాట్లు -డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** జిల్లాలో పదో తరగతి పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డిఇఒ ఏ. రమేష్ కుమార్ అన్నారు. మార్చి 21 నుంచి ప్రారంభం కానున్న పది పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అందుకోసం జిల్లావ్యాప్తంగా 60 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. 45ఏ క్యాటగిరి సెంటర్లు, 9బీ క్యాటగిరి సెంటర్లు, 6సి క్యాటగిరి సెంటర్లలో కస్టోడియన్ పర్యవేక్షణలో పేపర్లు ఉంటాయని తెలిపారు మరోవైపు విద్యార్థులకు పునశ్చరణ తరగతులు సైతం పూర్తి చేశామని చెప్పారు. ఒత్తిడి లేకుండా విద్యార్థులను పరీక్షలకు సమాయత్తం చేశామన్నారు. రోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ పరీక్షలు ఉంటాయని తెలిపారు ఎస్ఎస్సి బోర్డు నుంచి వచ్చిన ప్రశ్న పత్రాలను సంబంధిత పరీక్షా కేంద్రాల పరిధిలోని పోలీస్స్టేసన్లలోని స్ట్రాంగ్ రూమ్ల్లో భద్రపరిచారన్నారు జిల్లాలో పోలీస్స్టేషన్లు, పోస్ట్ ఆఫీస్ లు అందుబాటులో లేని 6సి గ్రేడ్ కేంద్రాల పేపర్లు సమీప మండలాల్లోని పోలీస్స్టేషన్లలో భద్రపరచి పరీక్షల సమయంలో కారు బందోబస్తు మధ్య కస్టోడియన్ అధికారుల సమక్షంలో వాటిని కేంద్రాలకు చేరుస్తారని అన్నారు అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు దాదాపు పూర్తి చేశామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది పది పరీక్షలకు 10,598 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని వారిలో 10,553 మంది రెగ్యులర్ కాగా, 45 మంది విద్యార్థులు ప్రయివేటున పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు . అందులో 5273 మంది బాలురు,5325 మంది బాలికలు ఉన్నారని అన్నారు పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు పరీక్షలు రాసే విద్యార్థుల హాల్ టిక్కెట్లు నేరుగా డిఇఒ కార్యాలయం నుండి సంబంధిత పాఠశాలలకు నేరుగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం ఫీజు చెల్లిస్తేనే పదో తరగతి హాల్ టిక్కెట్ ఇస్తామని, లేకుంటే పరీక్ష రాయనివ్వబోమంటూ ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటువంటి సంఘటనలు ఎక్కడైనా ఉంటే డిఇఒ కార్యాలయానికి విద్యార్థులు, వారి తల్లిద్దండ్రులెవరైనా ఫిర్యాదు చేయవచ్చునని అలాగే పాఠశాల యాజమాన్యాలతో సంబంధం లేకుండా వెబ్సైట్ నుంచి నేరుగా హాల్టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకునేందుకు వీలుందని ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా 60 పరీక్షా కేంద్రాలకు గాను, 510 మంది ఇన్విజిలేటర్లను 60 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 62 మంది డిపార్ట్మెంట్ల అధికారులు, 36 కస్టోడియన్ అధికారులు, 4 టీమ్లతో ప్రత్యేక స్క్వాడ్లను నియమించినట్లు తెలిపారు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రత్యేకంగా 4 టీముల్లో రెవిన్యూ, పోలీస్, విద్యాశాఖల అధికారులతో కూడిన బృందాల పర్యవేక్షణ ఉంటుందని డిఇఓ తెలిపారు. ప్రతి చీఫ్ సూపరింటెండెంటు రూముల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశ్న పత్రాలను సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే తగిన సమయానికి ఓపెన్ చేయాలనే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు పోలీసులు పటిష్టమైన బందోబస్తు మరియు అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షల సమయానికంటే 30 నిమిషాలు ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, 5 నిమిషాల ఆలస్యాన్ని అనుమతించడం జరుగుతుందన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని, ప్రతి పరీక్ష కేంద్రంలోని రూముల్లో గాలి, వెలుతురు ఉండేలా లైట్లు ఫ్యాన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీటితోపాటు విద్యార్థులకు ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తితే ప్రతి పరీక్ష కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి ఏఎన్ఎం, ఆశ వర్కర్ల తో పాటు ప్రథమ చికిత్స కు అవసరమైన వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా సమయాలకు సకాలంలో హాజరయ్యే విధంగా అయ్యా రుట్లలో నడిచే బస్సులు ఉదయం ఏడు గంటల నుంచే బస్సులు తిరిగేలా ఆర్టీసీ ఏర్పాటు చేసిందని తెలిపారు. విద్యార్థులు పది పరీక్షలకు సకాలంలో హాజరై ఒత్తిడి లేకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు రాసేందుకు జిల్లా విద్యాశాఖ పరీక్షల ఎల్లవేళలా సంసిద్ధంగా పనిచేస్తుందని తెలిపారు.

## పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతలలో ఘనంగా వార్షికోత్సవం

### - పదవ తరగతిలో ప్రతి ఒక్కరూ మంచి మార్కులు సాధించాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి




**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఉప్పునుంతలలోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కల్చరల్, స్పోర్ట్స్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి రమేష్ విచ్చేయడం జరిగింది ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో విద్యార్థుల ప్రగతి పాఠశాలలో జరిగిన విభిన్న కార్యక్రమాల గురించి వార్షిక నివేదికను సమర్పించడం జరిగింది. అనంతరం విద్యార్థుల నృత్యప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాధికారి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని, ఈ సంవత్సరం పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు హాల్ టికెట్లు ప్యాడులు, పెన్నులు అందజేశారు కార్యక్రమం ముగిసిన తర్వాత జిల్లా విద్యాధికారి రమేష్ నీ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల సత్యనారాయణ, శ్రీధర్, కల్పన, సతీష్, చంద్రశేఖర్,శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా,లక్ష్మణ్, శ్రీనివాసులు, గోపి, మల్లారెడ్డి, శ్యామల గౌరీ, విజయ, రాజవర్ధన్ రెడ్డి, రాజు, పద్మావతి, శ్రీలత విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ దీక్షకు ఎం జె ఎఫ్ సంపూర్ణ మద్దతు

### -గ్రూప్ బి కి 11% కేటాయిస్తూ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించాలి

### -ఎం జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. వెంకటేష్.



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఏడవ రోజు రిలే నిరాహార దీక్షకు మాదిగ జర్నలిస్టుల ఫోరం సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎం జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి వెంకటేష్ తెలిపారు.మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న 7 వ రోజు రిలే నిరాహారదీక్షల సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కాలయాపన చెయ్యకుండా అసెంబ్లీలో వెంటనే చట్టబద్ధత తీసుకురావాలని,ఈ మధ్య ఉద్యోగ పలితాలు విడుదల చేసిన గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఇతర ఉద్యోగాల నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ ప్రకారం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లోని మాల నాయకుల వత్తిడికి తలొగ్గి ఉద్యోగాలన్నింటిని ఉమ్మడి రిజర్వేషన్ల ద్వారా నింపి, మాదిగలకు తీవ్ర అన్యాయం చేయడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా మంత్రి వర్గంలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా కన్వీనర్ గూట విజయ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జగన్ రాజ్ చందుబట్ల నాగన్న కద్తాల అర్జున్,బారిగారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
19 మార్చి 2025

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**కోయిలకొండ మెజర్ న్యూస్:** మండలంలోని గార్లపాడు గ్రామంలో మంగళవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఉన్న వీధులలో సిసి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని వారు తెలియజేశారు.గ్రామ అభివృద్ధి కొరకై నిధులు మంజూరు కాగా ఆ నిధుల ద్వారా గ్రామంలో సీసీ రోడ్డు పనులు వేయించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,శ్రీ పద రావు,వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ దస్తగిరి, మల్లికార్జున్ గౌడ్, కొండా మల్లేష్ గౌడ్, శ్రీహరి,గోపాల్, రామస్వామి,జనార్దన్ గౌడ్, హనుమంతు యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎంఆర్సికి కుర్చీల వితరణ




**నవాబుపేట్ మేజర్న్యూస్:** మండల విద్యావనరుల కేంద్రానికి మండల పరిధిలోని వివిధ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 70కుర్చీలు బహుకరించారు.ఈసందర్భంగా ఎంఈఓ నాగ్యా నాయక్ మాట్లాడుతూ ప్రతి నెల ఎమ్మార్సీలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తాం, ఈసమావేశానికి సరిపడ కుర్చీలు లేనందున,మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు అందరు గొప్ప మనసుతో 70కుర్చీలను బహుకరించారని,వారందరికీ అభినందనలని తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఏదుట్ల గ్రామంలో సిసి రోడ్డుకు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు గ్రామంలో మొత్తం 30 లక్షల రూపాయలతో సిసి రోడ్లు ఐదు లక్షల రూపాయలతో మురికి కాలుల నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు ఈ నిధులు మంజూరు పట్ల వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మంజూరు చేయించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెడికల్ రాజు దేవుని విష్ణు డీలర్ రాములు ఉప్పరివిష్ణు ఈశ్వరయ్య చిన్న రాములు మధు కంతుల కురుమయ్య నాగ శే షి వెంకటయ్య నరసింహ ఎల్ల స్వామి కురుమూర్తి చించిన మల్లయ్య బేరం మల్లయ్య మారేపల్లి రాములు హోటల్ రాములు అలివేల తదితరులున్నారు

## విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి - జిల్లా విద్యాధికారి గోవింద రాజు



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో కృష్ణ మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలని జిల్లా విద్యాధికారి గోవింద రాజు అన్నారు. మంగళవారం మండలంలోని ముడుమాల్ జడ్పీ ఉన్నత పాఠశాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాధికారి నిజాముద్దీన్ ఆధ్వర్యంలో 9 వ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి గోవింద రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నారాయణ పేట జిల్లాలో ఉన్న నిలువు రాళ్ళు ఏ విధంగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయే, అదేవిధంగా విద్యార్థులు కూడా పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి కృష్ణ మండలాన్ని జిల్లాలో మొదటి స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించిందని, పది విద్యార్థుల భవిష్యత్తుకు పది పరీక్షలు కీలకమన్నారు. పది పరీక్షల పట్ల విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా ప్రశాంతంగా ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించి పరీక్షలు రాయాలని సూచనలు ,సలహాలు సూచించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో సైక్లింగ్, జిల్లా స్థాయిలో సైన్స్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మేడల్స్ అందజేసి వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం ఉపాధ్యాయుల కృషిని వారు కొనియాడారు. ఈ సందర్భంగా అతిథులను ఎంఈఓ శాలువ, మెమెంటోలతో సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు నృత్యాలు ప్రదర్శించి అందరిని అలరించి ఆకట్టుకున్నారు. త్వరలో జరగబోయే పది పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని పది విద్యార్థులకు డీఈవో, ఎంఈఓ,ఉపాధ్యాయ బృందం ఆల్ ద బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, యాదయ్యశెట్టి,సురేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పి. నింగమ్మ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, పీఆర్టియూ జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి, రిటైర్డ్ జీహెచ్ఎం రాఘవేంద్ర రావు, ప్రధానోపాధ్యాయులు డీ. శేఖర్, ఈరన్న, శ్రీనివాస్ రావు, బిటియం ఫౌండేషన్ సభ్యులు వెంకట్ గౌడ్, యండి సోఫీ, చెన్నయ్ గౌడ్, ఉపాధ్యాయు బృందం కుర్మన్న, మాధవి, గాయత్రి,రమేష్, తిమ్మప్ప, శ్రీనివాస్, మీనా, కలిమొద్దిన్, నరేందర్, అజయ్, భారతి,రవికుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి,పద్మావతమ్మ, గ్రామ ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి -కలెక్టర్ విజయేందిర బోయి



**పాలమూరు మేజర్ న్యూస్ :** శిశుగృహలో ఉన్న చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం హైదరాబాద్ కి చెందిన ఫెర్నాండేజ్ ఫౌండేషన్ మెడికల్ టీం, జీజీహెచ్ డాక్టర్లు, ఆర్బీఎస్కే వైద్యులచే ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరం పరిశీలించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు శిశుగృహ చిన్నారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు ఇంటి వాతావరణంలో పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శిశుగృహలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కావాల్సిన వైద్య సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే జీజీహెచ్ హాస్పిటల్ చిన్న పిల్లల వైద్యులచే రెగ్యులర్ చెకప్ చేయించి పర్యవేక్షణ పెంచామన్నారు. ఫిజియోథెరఫితో పాటు ఇతర వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు ఆహ్లదకర వాతావరణంలో పెరిగేందుకు పార్కు, పిల్లలకు ఉపయోగపడే చిత్రాలు గీయించడం జరిగిందన్నారు. పోలేటి తేజా ప్రతాప్ ఆధ్వర్యంలోని ఫెర్నాండేజ్ ఫౌండేషన్ మెడికల్ టీం ప్రతి ఒక్క చిన్నారి ఆరోగ్య వివరాలు సేకరించి వారికి సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ సంపత్ కుమార్ సింగ్, సిడిపిఓలు శైలశ్రీ, రాధిక, ఏసీడిపీఓ వెంకటమ్మ, డిసిపిఓ నర్మద పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లు రద్దు చేయాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి రాములు



**పాలమూరు మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి తెచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, ఐసిడిఎస్ను నిర్వీర్యంచేసే పీఎం శ్రీ మొబైల్ సెంటర్స్ ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రాములు డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 48 గంటల ధర్నాలో భాగంగా సోమవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన మహాధర్నా ధర్నాకు మద్దతుగా ఆయన పాల్గొని ప్రసంగించారు. అంగన్వాడీల పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న అంగన్వాడీల పై ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని, నూతన విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు పరచరాదని, పీఎం శ్రీ మొబైల్ సెంటర్ లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ అంగన్వాడీల పోరాటాల ఫలితంగా సుప్రీంకోర్టు అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, గ్రాటిటీ, పెన్షన్ ఇవ్వాలని తీర్పులు ఇచ్చిన, కేంద్ర బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెడుతుందన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనాల ప్రకారం 26,000 చెల్లించాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన 18 వేల హామీ తక్షణమే అమలు పరచాలని, ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్లు ఇవ్వలని డిమాండ్ చేశారు. సిఐటియు, సిపిఎం సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, ఖమర్ అలీ, రామ్ రెడ్డి, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సరోజ, గౌసియా, ప్రభావతి, అనురాధ ,సత్యమ్మ,కవిత ,నర్సమ్మ, యాదమ్మ ,పద్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తారు - మండల విద్యాధికారి పి మురళీకృష్ణ



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్,**ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు భాగస్వామ్య పాఠశాలైన ఉన్నత పాఠశాలను సందర్శించారు.రాష్ట్ర విద్యాశాఖ ఉన్నత అధికారుల ఆదేశం మేరకు ట్వినింగ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా ఫర్దిపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో 8వ తరగతి చదువుకుంటున్న విద్యార్థులు పాఠశాల హెచ్ఎం నేపాల్ ఆధ్వర్యంలో లాల్ కోట లోని జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు హైస్కూల్ ఉపాధ్యాయులు స్వాగతం పలుకుతూ పాఠశాలలోని విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, సైన్స్ ల్యాబ్, గణిత ల్యాబ్, భోజన గది, న్యూట్రి గార్డెన్, నిఘా కెమెరాలు సౌకర్యాలు బాగున్నాయని ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని పాఠశాల జి హెచ్ ఎం ఎంఈఓ మురళీకృష్ణ తెలిపారు.విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలలో మూలాధారమని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకుగాను రాష్ట్ర విద్యాశాఖ పిలుపుమేరకు భాగస్వామ్య పాఠశాలల సందర్శన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, మేదోమథనం, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ విద్యార్థులకు అందించనున్నట్లు ఆయన తెలిపారు.ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ఉన్నత పాఠశాలలోని సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పి, గంగయ్య, సిఆర్పి విజయ్ సింహ తదితరులు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాల పై అవగాహన




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాంజెండర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా లోని బీసీ బాలుర వసతిలో మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వాలంటీర్లు లక్ష్మీకాంత్, సంధ్య మాట్లాడుతూ ఈ డ్రగ్స్ అనేది మన దేశానికి పట్టిన రోగం అని, గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాల గురించి, వాటిని తీసుకుంటే జీవితాలు నాశనం అవుతాయని డ్రగ్స్ కి దూరంగా ఉండాలని అన్నారు. యువత మీదే టార్గెట్ చేస్తున్నారని, యువత ఈ మాదక ద్రవ్యాలకు బానిస అవ్వకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచిగా చదివి మంచి స్థాయిలో ఉండాలని, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీస్కొరావలని కోరారు.. ఈ కార్యక్రమంలో నష ముక్త్ భారత్ అభియాన్ వాలంటీర్లు సంధ్య లక్ష్మీకాంత్, హాస్టల్ స్టాఫ్, పిల్లలు పాల్గొన్నారు.

## దళిత సమాజం తరపున,ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన దళిత జర్నలిస్టుల వ్యవస్థాపక.రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్



**గద్వాల మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగుజాన్. మాట్లాడుతూ మూడు దశాబ్దాల పోరాటంలో ఎస్సీలను ఏబి సిలుగా గ్రూపులను ఏర్పాటు చేసి బిల్లు ఆమోదం పొందేందుకు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్య శాఖ మంత్రి, ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ వైస్ చైర్మన్ దళిత జర్నలిస్టుల ఫోరం గౌరవ అధ్యక్షుడు దామోదర రాజనర్సింహకి, అలాగే ఎస్సీ వర్గీకరణకుసహకరించిన ప్రతి రాజకీయ పార్టీకి దళిత సమాజం తరపున,ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ తాలూకా నూతన కార్యవర్గంఎన్నిక



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లో నాగర్ కర్నూల్ తాలూకా కార్యవర్గ కమిటిని మంగళవారం స్థానిక నల్లవెల్లి రోడ్డు లో దేవకి ఫంక్షన్ హాల్ లో ఎన్నుకున్నారు ఈ కమిటీని సీనియర్ ఫోటోగ్రాఫర్లు మరియు తాలూకాకు సంబంధించిన ఐదు మండలాలలోని మండల అధ్యక్షులు మరియు ఫోటో వీడియో గ్రాఫర్లు దాదాపు 80 మంది కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయించారు తాలూకా అధ్యక్షుడు గా – తీగల శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి గా. – ఎత్తపు శివ కోశాధికారిగా – %వీ.ణ%. సలాం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశం లో నూతన అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ తాలూకా ఫోటో గ్రాఫర్ ల కు అందరికి అందుబాటులో వుంటానని ఏ సమస్యలు రాకుండా చూసుకుంటానని తన పై నమ్మకం తో ఈ యొక్క పదవి ఇచ్చినందుకు తాలూకా ఫోటోగ్రాఫర్స్ అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ ఫోటో గ్రఫర్లు రమేష్ జాకీర్ నేతాజీ గౌడ్ సుల్తాన్ నజీర్ గారు,బాబా మరియు బిజినపల్లి మండల అధ్యక్షుడు శ్రీనివాస్ తెలకపల్లి అధ్యక్షుడు తిరుపతి రెడ్డి తాడూర్ మండల అధ్యక్షుడు షబ్బీర్ ,తిమ్మాజీపేట మండల అధ్యక్షుడు సలీం మరియు తాలూకా కి సంబంధించిన వివిధ మండలాల మాజీ అధ్యక్షులు సీనియ ఫోటోగ్రాఫర్ లు దాదాపు 80 మంది పాల్గొన్నారు

## జిల్లాలో యాసంగి పంటలు ఎండిపోకుండా రైతులకు సకాలంలో విద్యుత్ సరఫరా అందించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**- జిల్లాలో 36 మంది రైతులకు చెందిన 45 ఎకరాల పంటలు ఎండిపోవడం పై విద్యుత్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో యాసంగి పంటలు ఎండిపోకుండా ఉండేందుకు రైతులకు సరిపడా విద్యుత్ సరఫరా అందించడమే కాకుండా, అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం తాండ పరిధిలో ఇటీవల ఎండిపోయిన వ్యవసాయ పొలాలను పరిశీలించారు. మొత్తం ఎన్ని ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని జిల్లా వ్యవసాయ అధికారిని ఆరా తీయగా, 36 మంది రైతులకు చెందిన 45 ఎకరాల వరకు పంట ఎండిపోయినట్లు చెప్పారు. స్థానిక రైతులు మాట్లాడుతూ తామంతా బోరు బావుల పైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నామని, విద్యుత్ సరఫరాలో సమస్యల కారణంగా పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని తమను ఆదుకోవాలని కలెక్టర్ కు విన్నవించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగిలో పంట వేసిన రైతుల పంటలు ఎండిపోకుండా బోరు బావుల ద్వారా నీరు అందించేందుకు సరిపడా విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ ని ఆదేశించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తప్పనిసరిగా పంటకు నీరు అందించేందుకు సరిపడా విద్యుత్ సరఫరా చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా కొత్తగా విద్యుత్ స్తంభాలు వేయించేందుకు అటవీ శాఖ నుంచి అభ్యంతరం ఉన్న నేపథ్యంలో, దానికి సంబంధించిన పూర్తి వివరాలు నివేదిక పంపాలని, దాని అనుగుణంగా కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయించి సంబంధిత ప్రాంతంలో రైతులందరికీ విద్యుత్ సౌకర్యం కల్పించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

**ఉపాధి హామీ పనుల పరిశీలన..** వనపర్తి మండల పరిధిలోని తిరుమలయ్య గట్టు ప్రాంతంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను అది అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలతో ఏ పనులు చేపిస్తున్నారని కలెక్టర్ ఆరా తీయగా, నీటి గుంతలు తీయించే పనులు చేయిస్తున్నట్లు డిఆర్డిఓ బదులిచ్చారు. ఉపాధి హామీ పనులు కొనసాగుతున్న పని ప్రదేశంలో చలువ నీడ, తాగునీటి ఏర్పాట్లు ఉన్నాయా అని ప్రశ్నించి తనిఖీ చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని డిఆర్డిఓకు సూచించారు. కూలీలతో మాట్లాడుతూ ఎన్ని గంటల వరకు పనిచేస్తున్నారని ప్రశ్నించగా, 12 గంటల వరకు పనిచేస్తున్నామని బదులిచ్చారు. డి ఆర్ డి ఓ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజశేఖర్, డిఈ శ్రీనివాసులు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర వ్యవసాయ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**మక్తల్ మేజర్ న్యూస్** మండల పరిధిలోని గుడిగండ్ల గ్రామంలో పల్లె దవాఖాన ప్రాంగణంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, పట్టణ మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్ కుమార్ గుప్తా ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మక్తల్ నియోజకవర్గం విద్య,వైద్యానికి వెనుకబడిన ప్రాంతం అని ఇక్కడి ప్రజలు చాలా బీదరికానికి చెందినవారు , నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేటట్లు నిరంతరం శ్రమిస్తూ ఎమ్మెల్యే సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో గుడిగండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరంలో గుడిగండ్ల గ్రామ పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది,అని దాదాపుగా 85మందికిపైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా38మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది,అన్నారు.ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలో ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలతో పాటు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించడంలో ఎమ్మెల్యేకు,ఈ క్యాంపును ఏర్పాటు చేసి విజయవంతం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరి సేవా సమితి బృందాన్ని,అదేవిధంగా క్యాంప్ కు సహకరించిన రామ్ రెడ్డి లయన్స్ వైద్య నిపుణులు శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, సత్యంగౌడ్, , మోహన్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ , పంచాయతీ వర్కర్స్ గుడిగండ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులకు వివిధ గ్రామాల ప్రజలు అభినందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ, రమేష్, భరత సింహారెడ్డి ,సిపి తిరుపతయ్య, నర్సిరెడ్డి మాజీ ఎంపిటిసి, డీలర్ శేఖర్, రాజు, వెంకటేశ్వర్ రెడ్డి, ఖాజా హుస్సేన్, జాకీర్ శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్, హుసముద్దీన్, బోయ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా 1111 ముత్తైదులకు వడినింపే కార్యక్రమం

**- పాల్గొన్న వివిధ మఠాల స్వాములు - నా వంతుగా కళ్యాణమండపం నిర్మిస్తా : ఎంపీ డీకే అరుణ**



**మాగనూరు మేజర్ న్యూస్** మండల పరిధిలోని నేరడగం గ్రామంలో పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం జాతరలో భాగంగా మంగళవారం 1111 మంది ముత్తైదువులకు పంచమ సిద్దలింగేశ్వర స్వామి ఆధ్వర్యంలో ఒడి నింపే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరమ పూజ్యులు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు డా!! శివరాత్రి దేశికేంద్ర మహా స్వామి మైసూరు వారు, శ్రీమన్ మహారాజ నిరంజన జగద్గురు డా!! గురుసిద్ధరాజయోగేంద్ర మహాసములవారు పాలమూరు ఎంపీ డీకే అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డికె అరుణ మాట్లాడుతూ... ఒక మారుమూల గ్రామంలో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం ఒక సహాపేత నిర్ణయం అని తల్లిదండ్రులు పిల్లలను చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనేటట్లు మీ పిల్లలకు నేర్పించాలని, సాధువుల దర్శనం శతకోటి పుణ్యమని. సాధువులను దర్శించుకుంటే ఎన్నో జన్మల పుణ్యము అని అన్నారు.ఈ సిద్దలింగేశ్వర సంస్థాన విరక్తి మఠంకు నా వంతుగా పెళ్లిళ్లకు కళ్యాణమండపం కట్టి ఇస్తానని ఎంపీ డీకే అరుణ అన్నారు.ఈ సందర్భంగా పంచమసిద్ధ లింగేశ్వర స్వామి వారు మాట్లాడుతూ ముత్తైదుల కు ఒడి నింపే కార్యక్రమం గొప్ప కార్యక్రమం ఇటువంటి కార్యక్రమాలను మునుముందు ఇలానే కొనసాగిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు నాగురవనామజీ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఘనంగా వీడ్కోలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్యాతన్ పల్లిలో పదవ తరగతి పూర్తి చేసుకుని బోర్డ్ ఎగ్జాం పరీక్ష వ్రాయడానికి వెళుతున్న 2024 -25 బ్యాచ్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జూనియర్ విద్యార్థులు వారితో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. పాఠశాలను వదిలి వెళుతున్న పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా భావోద్వేగానికి గురయ్యారు. వివిధ సబ్జెక్టులు బోధిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యం పట్ల ప్రేరణ కలిగిస్తూ సందేశాలు ఇవ్వడం జరిగింది. పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు కన్కప్ప దాదాపుగా 54 మంది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,బహుకరించారు. ఈ ప్యాడ్లను ఉపయోగించి,పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం సత్యనారాయణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి సరిత పాఠశాల ఉపాధ్యాయ బృందం వెంకటప్ప, కనకప్ప ,దత్తాత్రి, కృష్ణ ,సునీత ,రెడ్డప్ప ,నర్సప్ప, బాలరాజ్, సంతోష్ కుమార్ , కవిత ,బాలరాజ్, పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించిన వారి కుమారురులు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామ క్రీస్తు శేషులు భాస్కర్ గౌడ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వెంకటాపురం హైస్కూల్ చదివే పదవ తరగతి విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన అన్ని వస్తువులను అందించడం జరిగింది. భాస్కర్ గౌడ్ వెంకటాపూర్ గ్రామంలో ఏ కార్యక్రమం జరిగిన అడిగిన తక్షణమే ఆర్థిక సాయం అందించే మానవతవాది అని అన్నారు. అదే ఉద్దేశంతో తన కుమారులు ప్రధానోపాధ్యాయునీ తో మాట్లాడి విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడి సామాగ్రిని అందించడం జరిగింది. ఈ విషయం ఎంతో సంతోషకరమైన దినం రోజున అనగా విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం రోజున అందించడం ఎంతో శుభపరిమా ణంగా అని పాఠశాల ఉపాధ్యాయులు ఎంతో సంతోషపడ్డారు. భవిష్యత్తులో విద్యార్థులకు గ్రామం తరపున ఇదేవిధంగా ప్రతి సంవత్సరం సామాగ్రిని అందించాలని గ్రామస్తులను కోరారు. వారి కుమారులు విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించి పరీక్షలో మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటస్వామి రాము గౌడ్, విజయ్ కుమార్ రాజేష్ ,నరేష్ ,శేఖర్, దశరథం, రామకృష్ణ, కుమ్మరి శాంతయ్య, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు, హై స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టిన చక్రపాణి



**కృష్ణ మేజర్‌న్యూస్:** కృష్ణ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా చక్రపాణి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ముడుమాలోని ఆలయంలో (పూజారిగా వ్యవహరిస్తూ )దళితుల పెళ్లికి అభ్యంతరం తెలుపడం విషయంలో పలు ఆరోపణలు ఎదుర్కొన్ని సస్పెండ్ అయి గత కొన్ని నెలలుగా విధులకు దూరంగా ఉండి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 15 శనివారం రిపోర్ట్స్ ను ఎంపీడీవో జానయ్య కు సబ్మిట్ చేసి 18 మంగళవారం రోజున మళ్ళీ జూనియర్ అసిస్టెంట్ గా విధుల్లో కి చేరి పదవి బాధ్యతలు చేపట్టిన్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## వీడ్కోలు సమావేశంలో హాజరైన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కి స్కూల్ కరస్పాండెంట్ ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. పదవ తరగతి విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ విద్యార్థులు చిన్నప్పటి పాఠశాలలో చదువుకొని ఈ పాఠశాల లో మంచి విషయాలను చదువుతోపాటు నేర్చుకోవడం జరిగింది. కానీ నేడు పాఠశాలను విడిచి వెళ్లాల్సిన సమయం వచ్చిన ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదిగిన మనం చదువుకున్న పాఠశాలను గురువులను ఎప్పటికీ మర్చిపోరాదు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధి కొరకు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. త్వరలోనే జరగబోయే 10వ తరగతి పరీక్షలలో ప్రతి ఒక్క విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకొని పరీక్షలను పరీక్షల సమయంలో విద్యార్థులు మంచి ఆలోచన నుంచి ఈ పది రోజులు సమయంలో వ్యసనాలకు టీవీలకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలి. ఒక టైం టేబుల్ నిర్ణయించుకొని ఏకాగ్రతతో చదువుకోవాలి అని తెలిపారు. ఒక విద్యార్థి పరీక్షా సమయంలో ఎవరు కూడా ఆందోళన పడకుండా ఏకాగ్రతతో పరీక్ష లను రాసి మంచి ఉత్తీర్ణతను సాధించి మీ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకుని విధంగా వైపుగా అడుగులు వేయాలని మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు ఉపాధ్యాయులకు, గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని రాష్ట్రం లోనే పదో తరగతి పరీక్షలలో గద్వాల మొదటి ర్యాంకు ను సాధించే విధంగా ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని కోరారు. మరొకసారి ప్రతి ఒక్క విద్యార్థి కి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, పూడూరు కృష్ణ, స్వచ్ఛంద సంస్థ అధినేత రత్నంసింహా రెడ్డి, నాయకులు గువ్వల గోపాల్, పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ త్వరగా కోలుకోని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆలయాల్లో పూజలు



**లింగాల, మేజర్ న్యూస్:** ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ బంజారాహిల్స్ లోని స్టార్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అచ్చంపేట శాసనస వంశీకృష్ణ త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ శ్రేణులు మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన లింగాలలో ఎంతో ప్రశస్థిగల పురాతన దేవాలయం కొలిచిన వారికి కొంగుబంగారమై వీరాజిల్లుతున్న శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆరోగ్యం కుదుటపడి ఆయురారోగ్యాలతో ఉండాలని దేవాలయ కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్, అచ్చంపేట గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శంకర్ రాథోడ్ లతో పాటు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనునిత్యం కృషి చేస్తున్న పేదల ఆశాజ్యోతి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శాసనసభ్యుడిగా అభివృద్ధి, సంక్షేమ పనులు చేస్తూనే ఎటువంటి గర్వం లేకుండా వైద్యుడిగా అచ్చంపేట నియోజకవర్గం ప్రజలకు వైద్య సేవలను అందిస్తూ ప్రజల హృదయాలలో చరగని ముద్ర వేసుకున్నారని, డాక్టర్ వంశీకృష్ణ వేగంగా కోలుకోని ప్రజా సేవ చేయాలని పూజారి భాస్కర్ ,శంకర్ రాథోడ్ ఆకాంక్షించారు. అదేవిధంగా అంబటిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్యుత రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని అభయ అంజనేయ దేవాలయంలో పాటు రంగనాయక స్వామిలకు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అనారోగ్యానికి గురి కావడం చాలా బాధాకరమని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్యుత రెడ్డి అన్నారు. పేదల పక్షపాతి అయిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు ఆ భగవంతుడు అండగా ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబటిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యాసాని వెంకటస్వామి, వరకవి వెంకటరాజు, కస్తూరి జగదీశ్వర్,దేశమని పర్వతాలు, తోళ్ళ స్వామి, గడ్డిగోపుల రాజు, తిరుపతయ్య, యాతం మల్లయ్య,సగర సంగం అధ్యక్షులు లింగస్వామి,దెసెట్టి ప్రసాద్ సాగర్,మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలోనీ సమస్యలను వెలికి తీయడంలో జర్నలిస్టులదే కీలకపాత్ర...

### - విజయవంతమైన టియుడబ్ల్యూజే (ఐజేయు) వైద్య శిబిరం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమాజంలోని సమస్యలను వెలికితీయడంలో జర్నలిస్టులదే కీలక పాత్ర అని, అటువంటి జర్నలిస్టులు తమ ఆరోగ్యం పై శ్రద్ధ కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో చిట్యాల గ్రామ శివారులోని దేశినేని శ్యామలమ్మ ఫంక్షన్ హాల్లో మెడికోవర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ వారి సహకారంతో జిల్లాలోని జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ఎన్నో సమస్యల్ని వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారం దిశగా చొరవ చూపుతారని చెప్పారు. మన దేశంలో ఎంతోమంది గొప్ప జర్నలిస్టులు ఉన్నారని, పెద్ద పెద్ద కుంభకోణాలను బయట పెట్టడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. జర్నలిస్టులు సమయాభావం లేకుండా పని చేస్తుంటారు కాబట్టి, వారి సొంత ఆరోగ్యం పైన సైతం శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించకపోతే డయాబెటిస్, బిపి, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలన్నారు. శారీరకంగా ఫిట్ గా ఉండడం అనేది చాలా ముఖ్యమని, ఎన్ని కోట్లు పెట్టిన కొనలేనిది ఆరోగ్యమేనని కాబట్టి జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు యూనియన్ తరపున జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా డిపిఆర్ఓ సీతారాంను, జిల్లా వైద్యశాఖ అధికారి శ్రీనివాసులును, మెడికవర్ ఆసుపత్రి కార్డియాలజిస్ట్ దయా వాస్వనిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమ నిర్వహణను ముందుండి నడిపించిన జర్నలిస్టులు బొడ్డుపల్లి లక్ష్మణ్, మన్యం, తైలం అరుణ్ రాజ్ , గంధం దినేష్, కుమార్ లను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు, జర్నలిస్టులు, వైద్యశాఖ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బీసీ బిల్లు పై చట్టం చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన బీసీ సంఘం నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బిసి బిల్లు పై చట్టం చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కల్వకుర్తి బీసీ సంఘం నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం పట్టణంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా రాజకీయ, విద్య, ఉద్యోగాలపరంగా అవకాశాలు కోల్పోతున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలలో కల్పించడానికి రూపొందించిన బిల్లును తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టడం, ఆ బిల్లుకు భారతీయ రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ, సిపిఐ, ఎంఐఎం, పార్టీలు సంపూర్ణంగా మద్దతు తెలపడం సంతోషకరమైన విషయం అన్నారు, కేవలం బిల్లు తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఆర్డినెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, తమిళనాడు రాష్ట్రంలో ఏ విధంగా 50% రిజర్వేషన్లు ఇస్తున్నారో దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తో కలిపి 60 శాతం ఉన్నదన్నారు, బీసీ బిల్లుకు ఎలాంటి అడ్డంకులు ఉండవని ధీమా వ్యక్తం చేశారు, తమిళనాడు మాదిరిగానే బీసీ బిల్లును షెడ్యూల్ 9 లో చేర్చాలని డిమాండ్ చేశారు, బీసీ బిల్లు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఆమోదం పొందేలా చేసిన బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ, ఎంఐఎం పార్టీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ సమావేశంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి గోపాల్, ముఖ్య సలహాదారులు సదానందం గౌడ్, కానుగుల జంగయ్య, రమేష్ బాబు, భాను చందర్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** నాగర్ కర్నూలు జిల్లా డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదు లోని ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఎంతోమంది పేద ప్రజలకు వైద్యం అందించిన ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని మంగళవారం రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కుంద మల్లికార్జున్ అచ్చంపేట పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో అభిషేకం అర్చన తదితర పూజలు నిర్వహించారు. పేదల ప్రజల దేవుడు నియోజకవర్గంలో ఎంతోమందికి ఎన్నో ఆపరేషన్లు నిర్వహించిన అభివృద్ధి ప్రదాత త్వరగా కోలుకోవాలి అని కోరుతూ పూజలు నిర్వహించారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని సిర్సనగండ్ల దేవాలయంలో మృత్యుంజయ హెూమం



**చారకొండ, మేజర్ న్యూస్ :** అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు బైపాస్ సర్జరీ జరగడంతో త్వరగా కోలుకొని ఆయురారోగ్యాలతో ప్రజల మధ్యకు రావాలని మంగళవారం మండలంలోని సిర్సనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో సిర్సనగండ్ల గామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తూర్పు నారయణ నర్సింహరెడ్డి, కళ్లు సురేందర్రెడ్డి మృత్యుంజయ, ఆయుశ్య హెూమం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు డేరం లక్ష్మణశర్మ. డేరం ఆనందశర్మ, ఆలయ మేనేజర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరగా ఎమ్మెల్యే కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**వంగూరు మేజర్ న్యూస్.** గత నాలుగు రోజుల క్రితం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు గుండెపోటు రావడంతో హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని వంగూరు మండల కేంద్రంలోని శ్రీ గెల్వలాంబ మాత ఆలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే త్వరగా కోలుకుని అచ్చంపేట ప్రజలకు అందుబాటులో ఎల్ల వేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎంపీటీసీ బాధమోని రమేష్ గౌడ్ మండల యువజన కాంగ్రెస్ అద్యక్షుడు నారమోని చంద్రశేఖర్ పట్టణ అధ్యక్షులు %ూఖ%. గఫూర్ ఆలయ చైర్మన్ శేఖర్, దశరథం సైదులు, గెల్వయ్య, ఎల్ల హరినాథ్, మల్లేష్ సురేష్ రమేష్ శీనుఅజయ్, కొండల్, రామస్వామి, నందు, శ్రీశైలం, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష

**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి మంగళవారం మహబూబ్ నగర్ జ్యుడీషియల్ కోర్ట్ ఏడు రోజులు జైలుశిక్ష విధించిన సంఘటన నెలకొన్నది. అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల అడ్డాకుల మండల పరిధిలోని శాఖాపూర్ టోల్ గేట్ దగ్గర నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భాగంగా కర్నూల్ కు చెందిన అల్తాఫ్ అనే డ్రైవర్ మద్యం సేవించి డీసీఎం వాహనంతో హైదరాబాద్ నుండి కర్నూలు వైపు వెళ్తుండగా శాఖాపూర్ టోల్గేట్ దగ్గర తనిఖీలు నిర్వహించి కేసు నమోదు చేశారు. కాగా జ్యూడిషియల్ కోర్ట్ న్యాయమూర్తి డీసీఎం డ్రైవర్ అల్తాపు కు 7 రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

## అభివృద్ధిని అడ్డుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

### : గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి



**గండీడ్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓరువలేకపోతున్నారని గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు. గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సిసి రోడ్లు, గ్రామపంచాయతీ బిల్డింగులు, హెల్త్ సెంటర్ బిల్డింగుల నిర్మాణం కోసం ఇసుక తరలించేందుకు డీడీలు తీసి ప్రభుత్వం నుండి అనుమతులు పొందిన తర్వాతనే ఇసుకను తరలిస్తున్న కూడా అభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో ఉమ్మడి గండీడ్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం సరైన విధానం కాదు అన్నారు. తప్పుడు సమాచారం ఇచ్చి అధికారులను ఇబ్బందులకు గురి చేయడం సరైన విధానం కాదు ఇలాంటి పనులు పునరావృతం కాకుండా చూసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భీమయ్య, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపంతో నిప్పంటించుకొని మహిళ ఆత్మహత్య



**బిజినపల్లి మేజర్న్యూస్ :** కొంతకాలంగా తీవ్ర మనస్థాపంతో బాధపడుతున్న బత్తుల లక్ష్మమ్మ (45) అనే మహిళ నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం బిజినేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన మృతురాలు బత్తుల లక్ష్మమ్మ భర్త రామాంజనేయులు రెండేళ్ళ క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. భర్త చనిపోవడంతో మానసికంగా కృంగిన మృతురాలు తీవ్ర మనస్థాపానికి లోనైంది. దీంతో ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఒంటికి నిప్పంటించుకొని అత్మహత్య యత్నం చేసింది. చుట్టు పక్కల వారు గమనించి మంటలు అర్పిన అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామ చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాని నాగర్ కర్నూల్ జిల్లా అసుపత్రికి తరలించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు పరమేష్, రవిలు ఉన్నారు. పెద్ద కొడుకు పరమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాలు సాధించిన నలుగురు ఎస్.సి. స్టడీ సర్కిల్ విద్యార్థులు






**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫలితాలలో జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ కు చెందిన నలుగురు విద్యార్థులు భాగ్యమ్మ, సునీత, మోహన్, కే.ప్రసాద్ లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లుగా ఉద్యోగాలు సాధించారాని స్టడీ సర్కిల్ డైరెక్టర్ కాడం శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్.సి. అభివృద్ధి శాఖ డి.డి. కె.సుదర్శన్ అభినందనలు తెలిపారు.

## చట్ట సభలో బీసీలకు సముచిత న్యాయం ముదిరాజ్ యువనాయకుడు కోనంగేరీ జనార్ధన్.



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం 42 శాతం బీసీలకు చట్ట సభలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ యువ నాయకుడు కే. జనర్ధన్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుండి బీసీల ను ఈ ప్రభుత్వం గుర్తించలేదన్నారు నేడు రేవంత్ రెడ్డి బీసీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకే చట్టసభలో 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపడం నిజంగా అదృష్టమన్నారు

## బాలుర ఉన్నత పాఠశాలలో వీడ్కోలు అన్యువల్ డే కార్యక్రమం




**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో వీడ్కోలు అన్యువల్ డే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు నృత్య ప్రదర్శన ఉపన్యాసాలు పాటలు ఏకపాత్రాభినయం కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు పదో తరగతి పరీక్షల గురించి వివరించారు పట్టుదలతో చదివి మంచి మార్కులు తీసుకురావాలని తెలిపారు విద్యార్థులు ఎలాంటి అవకతవకలు పాల్పడకుండా చదువుపైనే ధ్యాస ఉంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ హెచ్ఎం రాందేవ్ రెడ్డి ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి విద్యార్థులుపాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు : తెలకపల్లి ఎస్సై నరేష్




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు చేసినట్లు తెలకపల్లి ఎస్సై నరేష్ తెలిపారు .ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తెలకపల్లి మండల పరిధిలోని నడిగడ్డ ఎస్ ఆర్ ఓ ,సాండ్ రీచ్ ఆఫీసర్ నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం ఉదయం ఉదయం 09:30 గంటల నుండి తెల్కపల్లి కానిస్టేబుల్ బాలకృష్ణ సహాయంతో గౌరారం గేటు వద్ద ఆన్లైన్ బుకింగ్ గల వాహనాలను తనిఖీ చేయుచుండగా అందాజ 10:15 నిమిషాలకు ఒక ఇసుక ట్రాక్టర్ దాని నెంబర్: టీఎస్ 31 టి ఏ 6062,ట్రాలీ నెంబర్: టీఎస్ 31 టి ఏ 6061 గలది ఎలాంటి ఆన్లైన్ బుకింగ్ లేకుండా రామగిరి సమీపంలో గల నడిగడ్డ వాగు నుండి దొంగతనంగా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా అట్టి ట్రాక్టర్ ను పట్టుకొని దాని డ్రైవర్ వడ్డెమాను. నాగులు తండ్రి నర్సింహా, వయస్సు:50 సంవత్సరాలు, కులం:తెలుగు గ్రామం మంతటి మరియు దాని ఓనర్ చిక్కొండ్ర. నాగయ్య తండ్రి మల్లయ్య , మంతటి గ్రామం అని తెలువగా అట్టి లోడుతో గల ఇసుక ట్రాక్టర్ ను తెలకపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి ఎస్ ఆర్ ఓ నడిగడ్డ ఎం రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీ అక్రమ ఇసుక ట్రాక్టర్ మైనింగ్ అధికారులకు అప్పజెప్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## "రాజీవ్ యువ వికాసం"దేశానికే ఆదర్శం

### - కాంగ్రెస్ యువత మండల అధ్యక్షులు నీలకంఠ



**రాజాపూర్ మేజర్ న్యూస్** తెలంగాణ ప్రభుత్వం"రాజీవ్ యువ వికాసం"అనే పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకంను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు నీలకంఠ మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల,5లక్షల నిరుద్యోగ యువతకు,6కోట్ల బడ్జెట్ తో ఈపథకం తీసుకురావడం దేశానికి ఆదర్శమని,ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 5లక్షల,నిరుద్యోగ యువతీ యువకులకు జీవితాల్లో వెలుగు నింపుతుందని, ఈ పథకం ప్రారంభించినందుకు,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
19 మార్చి 2025

## ఆశాల కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి

### - బాలమణి జిల్లా ఆశా యూనియన్ అధ్యక్షురాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం పెద్దెనిమిది వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ బుధవారం రోజు కలెక్టరేట్ ధర్నాకు జిల్లాలోని వివిధ పి హెచ్ సి ల పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బాలమణి పిలుపునిచ్చారు. మంగళవారం రోజు పట్టణ వైద్యాధికారి నరసింహారావుకు ఈ విషయమై వినతిపత్రం అందజేశారు నారాయణపేట పట్టణ ఆశలందరూ ధర్నాలో పాల్గొంటున్నట్టు వారు వినతిపత్రంలో పేర్కొన్నారు

## విశ్రాంత పీఈటీ బి.గోపాలంను సన్మానించిన శ్రీ సిద్ధలింగేశ్వర మహాస్వామి



**మాగనూరు మేజర్ న్యూస్** మండల పరిధిలోని నేరడగం గ్రామంలో శ్రీ సిద్ధ లింగేశ్వర పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం,జాతర మహోత్సవము లో భాగంగా, ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా, గత పది సంవత్సరాలుగా సొంత ఖర్చులతో బాల బాలికలకు క్రీడా దుస్తులు, క్రీడా పరికరాలు, షూస్ అందిస్తూ వివిధ క్రీడలలో మెరుగైన శిక్షణ ఇస్తూ, 26 మందిని ప్రభుత్వ ఉద్యోగ పీఈటీలుగా తీర్చిదిద్దిన, వందల మందిని రాష్ట్ర, జాతీయస్థాయి ,అంతర్జాతీయ స్థాయి క్రీడలకు, క్రీడా పాఠశాలలకు, క్రీడా అకాడమీ లకు, సైనిక పాఠశాలలకు పంపుతూ క్రీడారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న విశ్రాంత పిఈటి, బి.గోపాలమును గుర్తించి, మంగళవారము విరక్త మఠం నేరడగ%శీ% మఠంలో తృతీయ సిద్ధలింగ మహాస్వామి వారి స్మారక పురస్కారాన్ని మఠ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ పంచమ సిద్ధిలింగ మహాస్వామి వారు శాలువా ,మెమొంటో, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించి, అభినందించారు. సన్మాన గ్రహీత విశ్రాంత పీఈటి బి. గోపాలం సిద్ధి లింగ మహా స్వామివారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ... ఈ సన్మానంతో మరింత నా బాధ్యతను పెంచిందని ,నేను బ్రతికున్నంత వరకు క్రీడలకు, క్రీడా కారులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి, మెరుగైన తర్ఫీదు ఇచ్చి మంచి నైపుణ్యత కలిగిన క్రీడాకారులను తయారు చేసి, రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలకు పంపి మన జిల్లాకు, మన మక్తల్ కు కీర్తి ప్రతిష్టలు పెంచుతానని బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేక పీఠాధిపతులు, ప్రజా ప్రతినిధులు ,నిర్వాహకులు, ప్రజలు పాల్గొన్నారు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ



**కృష్ణ మేజర్ న్యూస్** మండల వ్యవసాయశాఖ అధికారి సుదర్శన్ గౌడ్, కిరణ్మయి (ఏఈఓ) కుమారుడు ధృవ తేజ గౌడ్ మొదటి పుట్టిన రోజు వేడుకలు మంగళవారం మక్తల్ పట్టణంలోని ఏఆర్ఎం ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల మాజీ జడ్పీటీసీ అంజనమ్మ పాటిల్ ,తనయుడు, బీఆర్ఎస్ యువ నాయకులు శివరాజ్ పాటిల్ పాల్గొన్ని ఆయురారోగ్యాలతో ఉండాలని ధృవ తేజను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమ్,బసన్న గౌడ,శివ తదితరులు పాల్గొన్నారు.

## బిసి, ఎస్సీ బిల్లులు అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం పొందడం చారిత్రాత్మక ఘటన

### - సీఎంకి, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన గద్వాల నియోజకవర్గం బీసీ ఎస్సీ వర్గాల శ్రేణులు



**గద్వాల మేజర్ న్యూస్:** అసెంబ్లీ సమావేశం నందు తెలంగాణ రాష్ట్రంలో బీసీ,ఎస్సీ బిల్లులకు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి కి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ గద్వాల నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిసి, ఎస్సి శ్రేణులు ర్యాలీలు నిర్వహించి పాత బస్టాండ్ లో బాణా సంచాలను కాల్చి మిఠాయిలను తినిపించుకొని సంబరాలను జరుపుకోవడం జరిగింది. ప్రజా ప్రతినిధులు మాట్లాడుత తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో శతాబ్దాల నుంచి ఎదురుచూస్తున్న బీసీ ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదం తెలిపి రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి రెండు బిల్లులను అసెంబ్లీలో ఆమోదం తెలిపి పార్లమెంటుకు పంపించే సందర్భంగా త్వరలోనే బిజెపి ప్రభుత్వం కూడా పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లు ను, ఎస్సీ వర్గీకరణ ఆమోదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర లో అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడం జరుగుతుంది త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బీసీలకు తగిన ప్రధాన చేయాలని బిల్లును ఆమోదం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గం ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ విజయ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ ఆంజనేయులు, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, మాజీ కౌన్సిలర్స్ మురళి పూడూరు కృష్ణ, సుధాకర్, నాయకులు గోవిందు, ధర్మ నాయుడు, కురుమన్న, గంట రమేష్, గంజి పేట మధు, దౌలన్న, లక్ష్మన్న, అమరేష్, మధు ,నాగేంద్ర యాదవ్, కొత్త గణేష్, గువ్వల గోపాల్ , గాంధీ , వీరేష్, మధు , రంజిత్ పరశురాముడు , ప్రవీణ్, మన్యం, దేవన్న, బాలాజీ, శ్రీనివాస్ యాదవ్, మొయినుద్దీన్, మోహన్ యాదవ్, ఎం.కె ప్రవీణ్, చిరు ప్రదీప్, పూడూరు చిన్నయ్య, మహేష్, తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరి చేస్తున్న కనీస వేతనం అమలు చేయరా..!!

### - మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అంగన్వాడీలు వెట్టిచాకిరి చేస్తున్న కనీస వేతనం అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. మంగళవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రం లో మున్సిపల్ పార్క్ దగ్గర రెండో రోజు కొనసాగిన అంగన్వాడీల వంట వరకు కార్యక్రమం కు ఆయన హాజరై మద్దతుగా మాట్లాడారు. పసిపిల్లలకు గర్భిణి బాలింతలకు ఎన్నో సేవలందిస్తున్న అంగన్వాడీలకు కనీస అవసరాలు తీర్చే విధంగా ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. పీఎం శ్రీ,నూతన విద్యా విధానం మోడల్ కేంద్రాలంటూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని దీనిని అంగన్వాడీలు ఐక్యంగా ఎదురుకోవాలని పిలుపునిచ్చారు. నూతన విద్యా విధానంతో పేదలకు విద్య దూరమవుతుందని కార్పొరేట్ శక్తులకు వ్యాపారంగా మారుతుందని విద్యలో కాసాయికరణ పెరిగి మతోన్మాద విధానా నెలవుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రాటివిటీ అమలు చేయాలని పర్మినెంట్ చేయాలని కోర్టులు తీర్పులు ఇచ్చినప్పటికిని వాటిని అమలు చేసేందుకు ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం దారుణమని విమర్శించారు. పెరుగుతున్న ధరలు కనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం 18000 కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయంలో అంగన్వాడి పోరాటాల పైన తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించిన గుర్రాలతో తొక్కించిన తమ పోరాటాన్ని అంగన్వాడీలు వదలలేదని తమ కోరికలను సాధించుకున్నారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరి 13 నెలలు గడుస్తున్న అంగన్వాడికి ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం అంగన్వాడీలను మోసం చేయడమేనని విమర్శించారు.మినీ అంగన్‌వాడీ టీచర్ల 10 బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. మంత్రి సీతక్క హామీ మేరకు అంగన్వాడి టీచర్ కు పదవీ విరమణ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలు హెల్పార్కు లక్ష రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు అంతకుముందు సిఐటియు నాయకులు అంగన్వాడి యూనియన్ నాయకులు వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామారెడ్డి ,జిల్లా కార్యదర్శి బాల్ రామ్ , అంగన్వాడి యూనియన్ నాయకులు పుష్ప రాధమ్మ నారాయణమ్మ ప్రసంగించారు.బడ్జెట్ సమావేశంలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు 18 వేలు కనీసవేతనం నిర్ణయించి అమలుచేయాలని .ఆన్‌లైన్ పనులతో మనసిక ఒతిడి పెరుగుతున్నదన్నారు.ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ధర్నా శిభిరం దగ్గరకు వచ్చిన తహాశీల్దార అమరేందర్ కృష్ణకు వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం అందజేసారు కళావతి ,చంద్రకళ, రమాదేవి సత్యమ్మ ,బుగ్గమ్మ,విజయలక్ష్మి, పద్మ, తదితరులతోపాటు 800 మంది అంగన్వాడీ టీచర్లు హెల్పార్లు పాల్గొన్నారు

## తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది..

- **వర్గీకరణ మెతుకుల మీద మంద కృష్ణ మాదిగ పేరు శాశ్వతంగా ఉంటుంది**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ మాదిగ ఉపకులాల ప్రజలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలి**
- **కొమ్ము చెన్నకేశవులు మాదిగఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు**



**వనపర్తి టౌన్ మేజర్న్యూస్:** వనపర్తి జిల్లాలో మార్చి 18 మంగళవారం నాడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు మచ్చ తిరుపతి మాదిగ నేతృత్వంలో వనపర్తి జిల్లా కేంద్రంలో 8వ రోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు జరుగుతున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలలో కూర్చున్నారు. ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలకు ఈ సందర్భంగా కొమ్ము చెన్న కేశవులు మాదిగ దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఎస్సీ రిజర్వేషన్‌ల పట్ల ఎబిసిడి ఎస్సీ వర్గీకరణ మాదిగ ఉపకులాల ప్రజల హక్కు అని గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సమావేశంలో చెప్పిన విధంగానే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ మాదిగ ఉప కులాల ప్రజలకు ఏబిసిడి వర్గీకరణ చట్టం అమలు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జెండా అణగారిన కులాల ప్రజల ఆత్మగౌరవం హక్కులకై పోరాడే జెండా ఎమ్మార్పీఎస్ జెండా అని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో కొనసాగే ఏ పోరాటంలోనైనా పాల్గొనడానికి సిద్ధమని అన్నారు. ఏబిసిడి వర్గీకరణ సాధించుటకై గత 30 సంవత్సరాల నుండి గల్లి నుంచి ఢిల్లీ దాకా అనేక పోరాటాలు చేసి సుప్రీం కోర్టు ద్వారా అంతిమ తీర్పు వచ్చేదాకా పోరాడిన గొప్ప నాయకుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అని అన్నారు. సమాజంలోవికలాంగులు,వితంతుల,వృద్ధులు పెన్షన్లకై వారి ఆత్మ గౌరవం పై పోరాడిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అని అన్నారు. గుండె జబ్బుల ఆపరేషన్ల నిమిత్తమై చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు కార్పొరేట్ ఆస్పత్రులలో సైతం ఆరోగ్యశ్రీని సాధించి పెట్టిన ఘనత మందకృష్ణ మాదిగ కి చరిత్ర ఉందని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టే ఏ కార్యక్రమానికైనా మా వంతుగా పాల్గొని విజయవంతం చేసేందుకు సహకరిస్తామని అన్నారు. దీక్ష శిబిరానికి విచ్చేసి దీక్షను ఎం ఎస్ ఎఫ్ నాయకుడు అరకాల రమేష్ మాదిగ నిమ్మరసంతో విరమించడం జరిగింది మంగళవారం రోజు దీక్షా శిబిరంలో శివయ్య మాదిగ సీనియర్ నాయకులు అడ్డాకుల పవన్ కుమార్ మాదిగ గోపాల్పేట్ మండల కన్వీనర్ అడ్డాకుల రాజేందర్ మాదిగ, తాడుపర్తి గ్రామ అధ్యక్షులు వెంకటయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




**చిన్న చింతకుంట మేజర్ న్యూస్** మండల పరిధిలోని, నెల్లికొండి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ గా గాయత్రీ, జిల్లా విద్యాధికారిగా సాయికుమార్, మండల విద్యాధికారిగా భరత్, ప్రధానోపాధ్యాయులుగా నందకిషోర్ భాధ్యతలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పి, మురళీకృష్ణ పాల్గొని అందరినీ అభినందించి. అందరికీ స్వయంగా బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రాధ సుమలత, అర్షియా, సతీష్ మరియు సిఆర్పి విజయ సింహ పాల్గొనడం జరిగింది.

## గద్వాల జిల్లా నూతన అధ్యక్షుడిగా టి. రామాంజనేయులు



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులంబ గద్వాల జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడిగా టి. రామాంజనేయులు ఎన్ని కయ్యారు. జిల్లా అధ్యక్ష పదవికి ఏకంగా 3 మంది నామినేషన్లు వేసినా పార్టీ అధిష్టానం అన్నివిధాలా ఆలోచించి బీసీ వర్గానికి చెందిన టి. రామాంజనేయులు జిల్లా అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టింది. పార్టీ మాజీ అసెంబ్లీ కన్వీనర్ గా కొనసాగుతున్న టీ. రామాంజనేయులు గత పార్టీ కార్యక్ర మాలతో పాటు, నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ బలోపేతంగా పని చేశాను. నా పై నమ్మకంతో బిజెపి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పిన భారతీయ జనతా పార్టీకి , పెద్దలు మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ కి ధన్యవాదాలు తెలుపుతూ నమ్మకాన్ని నిలబెడతానని సమిష్టిగా పనిచేసి జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతం చేస్తామని అన్నారు.

## నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోండి



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతి నిరుద్యోగి దరఖాస్తు చేసుకోవాలని యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బీస బాల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించిందని ప్రతి నిరుద్యోగి సద్వినియోగం చేసుకోవాలని కోరారు, సోమవారం తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించడం హర్షించదగ్గ విషయం అన్నారు, ఈ పథకంతో నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని, స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6000 కోట్ల రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుందని పేర్కొన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేస్తుందని తెలిపారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీ ఇవ్వడం సంతోషకరమన్నారు. ఏడాదిలోనే 55,000 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని వారు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధితో పాటు అన్ని సంక్షేమ పథకాలు రెండు కళ్ళల్లాగా అమలు చేస్తూ ,అన్ని ప్రాంతాలను అన్ని వర్గా లకు న్యాయం చేస్తున్నాడని వారి పేర్కొన్నారు. రాజీవ్ వికాస పథకంతో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండడం ఖాయమని ధీమ వ్యక్తం చేశారు.

# బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లు అసెంబ్లీ ఆమోదంపై హర్షం

### -బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగనమోని కిరణ్



**బిజినపల్లి మేజర్ న్యూస్:** రాష్ట్ర అసెంబ్లీలోని శాసనమండలి, శాసనసభలలో బీసీల రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ మంగళవారం తెలిపారు. ఎంతోకాలంగా బీసీల జనాభా ప్రాతిపదికన చట్టసభలలో స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న బీసీ కులాల ప్రజలకు రిజర్వేషన్ బిల్లు పెంపుతో కొంత న్యాయం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే కేవలం తాను మాత్రమే బీసీ కులాలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట కవిత ముఖ్య అతిథిగా ఆహ్వానించి నిర్వహించినట్లు గుర్తు చేశారు. జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్రవ్యాప్తంగా బీసీలతో రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసి బీసీలకు రిజర్వేషన్లు పెంచాల్సిన అవశ్యతను వివరించారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు దక్కాలంటే బీసీలంతా ఏకతాటిపైకి రావాల్సిందనేని పిలుపునిచ్చి జాకృతం చేశారని కొనియాడారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన పోరాట ఫలితంగానే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. ఈ సందర్భంగా జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వాస్తవానికి రాష్ట్రంలో బీసీల జనాభా 56% ఉందని అందుకు అనుగుణంగా రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ కులాల నుంచి డిమాండ్ ఉన్న ప్రభుత్వం కనీసం 42% బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో బిల్లు పెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అంతా ఏకవాక్య తీర్మానంతో పార్లమెంట్ ఆమోదానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి విజ్ఞప్తి చేయాలని కోరారు. బీసీల రిజర్వేషన్ పెంపుతో బీసీల జీవన స్థితిగతులలో పెను మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీసీల సంక్షేమాన్ని విస్మరించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం

### - బీసీలకు స్వర్ణయుగమని చెప్పుకోడం సిగ్గుచేటు - టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్



**మహబూబ్నగర్ మేజర్న్యూస్:** బీసీల సంక్షేమాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విస్మరించిందని టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రూ.20,69,588 కోట్ల బడ్జెట్లో బీసీల సంక్షేమం కోసం కేవలం 2శాతం అనగా కేటాయించిన రూ.41,484 కోట్లలో ఖర్చు చేసింది రూ.25,419 కోట్లు మాత్రమేనని విమర్శించారు. రూ.100లో 2 రూపాయల 22 పైసలు ఖర్చు చేశారన్నారు. మొత్తం బడ్జెట్లో పదేళ్లలో రైతుబంధు, ఇతర పథకాలకు సంబంధించి రూ.81.668 కోట్లు కేటాయించి తమ పాలనలో 3.95 శాతం ఖర్చు చేశారని అన్నారు. దీనిబట్టి బీసీల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు. ఎంబీసీలకు సంబంధించి బీసీ కులాల కార్పొరేషన్కు రూ.3850 కోట్లు కేటాయించి ఖర్చు చేసింది రూ.20 కోట్లు మాత్రమేనని ఎద్దేవాచేశారు. ఇదే తరహాలో అన్ని కార్పొరేషన్లకు నిధులు కేటాయించి ఖర్చు చేసింది నామమాత్రమేనని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో బీసీలకు స్వర్ణయుగమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. ఎంత జనాభా ఉంటే అంతే రిజర్వేషన్లు కల్పించాలన్న రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు తెలిపారు. కులగణన సర్వే ను తప్పు అని కేటీఆర్ అనడం సరికాదన్నారు. వెంటనే ఆయన సర్వే చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ కుటుంబం సర్వేలో పాల్గొనక పోవడం బీసీలను అవమానించినట్లేనని విమర్శించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ఆమోదించే లో బాధ్యతను బీజేపీకి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలపై ఉందన్నారు. ఈ బిల్లుకు రాహుల్ గాంధీ నేతృత్వంలో పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. సమావేశంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, అజ్మత్అలీ, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు పలికే అవకాశం చారిత్రాత్మకం

### - ధన్యవాదాలు తెలిపిన మఖ్తల్ కాంగ్రెస్ నేతలు




**మక్తల్ మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న బీసీ రిజర్వేషన్ బిల్లు కు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదముద్ర పలకడం, అదే సమయంలో తాను శాసనసభలో ఎమ్మెల్యేగా ఉండి బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలిపే అవకాశం కలగడం అదృష్టమని, ఇలాంటి అవకాశాన్ని తనకు కలిగించిన మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అన్ని పార్టీలతో మంతనాలు జరిపి రిజర్వేషన్ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా చొరవ చూపిన మంత్రులు, ఇతర నాయకులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. విద్యా, ఉద్యోగరంగం తో పాటు రాజకీయంగా, ఇతర అన్ని అంశాల్లో బీసీ రిజర్వేషన్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉన్నతి చెందుతారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర వేయించి ఫలాలను అందించేలా కృషి చేయాలని అన్ని పార్టీల నేతలను కోరారు. ఇటు మక్తల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి, బీసీ రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోద ముద్ర వేయడం చారిత్రాత్మకమని కొనియాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... రిజర్వేషన్ బీసీలకు ఎంత అవసరమో వాటి ప్రాముఖ్యతను వివరించారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ కోసం ఎమ్మెల్యే గళ మెత్తి అందరికీ ఆదర్శంగా నిలిచారని, అవసరమైతే రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రంతో ఎంతటి పోరాటానికైనా తాను సిద్ధమని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చెయ్యడానికైనా సిద్ధమని ప్రకటించడం ఆయన చిత్తశుద్ధికి నిరసనమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కులగణన సర్వేను విజయవంతంగా నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించారని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో బీసీ వర్గాలు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని, రిజర్వేషన్ అమల్లోకి వస్తే అన్ని రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకొని మరింతగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాసులు, మందుల నరేందర్, శంషుద్దీన్, చిన్న నర్సిములు, కావలి తాయప్ప, గుంతలి శివ కుమార్, కావలి ఆంజనేయులు, వాకిటి శ్యామ్, వాకిటి హనుమంతు, పంచలింగాల నగేష్, కల్లూరి గోవర్ధన్, గుంతల రవి, వాకిటి భాస్కర్, బ్యాగరి సురేష్, శేఖర్ ,నరసింహ, చెన్నయ్య ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను వారం రోజులలో పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉపాధి హామీ పనుల క్రింద చేపట్టిన సి.సి రోడ్లు నిర్మాణపు పనుల పురోగతిపై మండలాల వారిగా ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులలో పూర్తి నాణ్యత, పారదర్శకత పాటించడంతో పాటు, ప్రతి పనికి సంబంధించిన వివరాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. మండలాల వారీగా పూర్తయిన పనుల జాబితా, ఎఫ్ టి ఓ జనరేషన్, పెండింగ్‌లో ఉన్నవి, పురోగతిలో ఉన్న పనులను నిర్దేశిత సమయంలో,ఎంబీ రికార్డింగ్ %ఙ% ఎఫ్ టి ఓ జనరేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పనిలో మెటీరియల్, లేబర్, మిషన్ వినియోగం వివరాలు స్పష్టంగా ఉండాలని, రోజువారీ పనుల నివేదికను సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అన్ని పనులకు సంబంధించిన ఎంబీ రికార్డింగ్ పూర్తయ్యాక వెంటనే ఆన్‌లైన్ ద్వారా అప్లోడ్ చేయాలనీ అన్నారు. స్వయంగా ఫీల్డ్ విజిట్ నిర్వహించి పనుల నాణ్యతను పరిశీలిస్తానని, నిబంధనల ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అన్నది పర్యవేక్షిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, పంచాయతీ రాజ్ ఈ.ఈ దామోదర్ రావు, డి.ఈలు, ఎ.ఈలు, తదితరులు పాల్గొన్నారు.

## నాచహల్లి నర్సరీని సందర్శించిన ఎంపీడీవో రాఘువ



**వనపర్తి రూరల్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని నాచహల్లి గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించిన వనపర్తి ఎంపీడీవో రాఘువ. ఎండలు ఎక్కువగా ఉన్నందున నర్సరీకి క్రమం తప్పకుండా నీరు పోయవలెనని తగు సూచనలు చేశారు. మొక్కలు సక్రమంగా జర్మినేషన్ వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని క్షేత్ర సహాయకుడు మరియు వన సేవకురాలికి సూచించారు. ఎంపీడీవో రాఘువ క్షేత్ర సహాయకుడు వెంకటస్వామి పాల్గొన్నారు.

## నాగపూర్ జెడ్‌పిఎచ్‌ఎస్ హైస్కూల్లో యోగా శిక్షణ శిబిరం




**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగపూర్ గ్రామంలోని జెడ్ పి ఎచ్ ఎస్ హైస్కూల్లో ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ శిక్షణ శిబిరం కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయుష్ డిపార్ట్మెంట్ నుంచి యోగ శిక్షకుడు శ్రీను నాయక్ విద్యార్థులు ,పిల్లలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు సుమారు 100 (వంద) మంది వరకు యోగాసనాలు చేయించారు. శ్రీను నాయక్ మాట్లాడుతూ యోగా ఆరోగ్యానికి మంచిదని, నిత్యం యోగ చేయటం వలన ఎలాంటి జబ్బులు మన దరికి రావని, యోగ ద్వారా ఆరోగ్యం ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా, దృఢంగా తయారవుతాయని అన్నారు. ప్రస్తుతం ఆహారపు అలవాట్ల చాలా వరకు మార్చుకోవాలని, నిత్య జీవితం లొ ఉన్న ఆహార అలవాట్ల గురించి ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులకు శిక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీశైలం, మాజీ సర్పంచ్ పాపులు,జెడ్ పి ఎచ్ ఎస్ ప్రధానోపాధ్యాయుడు బాల్ రెడ్డి,యోగ శిక్షకులు రాములు, రామకృష్ణ, కురుమయ్య, పరమేష్, రాము పాల్గొన్నారు

# కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఆగిపోయిన బ్రిడ్జి

### - సమస్యను పట్టించుకోని పాలకులు మరియు అధికారులు

### - బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించిన నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నీలహల్లి మరియు పాతపాలెం మధ్యలో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణంలో అలసత్వం ఎందుకని, ఇట్టి సమస్యలను పాలకులు మరియు అధికారులు ఎందుకు పరిష్కరించడం లేదని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని సమితి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో బ్రిడ్జి నిలిచిపోవడం గమనర్హంగా ఉందని ఈ విషయంపై పాలకులు మరియు అధికారులు ఇట్టి సమస్యలు పరిష్కరించడంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని తెలిపారు. నీలహల్లి పాతపాలెం గ్రామాల మధ్యలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం దాదాపు 20 గ్రామాలకు రాకపోకలు కొనసాగుతుందని మూడు సంవత్సరాల క్రితం నుండి బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి కారణం కాంట్రాక్టర్ మరియు పాలకుల నిర్లక్ష్యమే అని ఆయన తెలిపారు. అభివృద్ధి కోసం పార్టీలో చేరుతున్నానని చెప్పిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మీ అభివృద్ధి ఏంటో ఇక్కడ మీ పాలనలో అర్ధాంతరంగా ఉన్న బ్రిడ్జి నిర్మాణం చూస్తే స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. 2014 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు బిఆర్ఎస్ పార్టీ హయంలో మరియు ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ హయంలో కూడా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కొనసాగుతున్నారని, బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే స్వయానా భూమి పూజ చేశారని, కానీ ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడం వెనక అంతర్యం ఏమిటో అర్థం కావడంలేదని తెలిపారు. కాంట్రాక్టు కమిషన్ల కోసం అభివృద్ధి పనులను అసంపూర్తిగా నిలుపుతూ, నడిగడ్డ ప్రజలను అనేక హామీలతో మరియు అభివృద్ధి పేరుతో మోసానికి గురి చేస్తున్నారని ఇలాంటి పాలకులను నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. మీ పాలనలో గద్వాల నియోజకవర్గ అభివృద్ధి నెరవేరడం లేదని, మీ అభివృద్ధిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని అన్నారు. వెంటనే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు బలరాం నాయుడు, మునెప్ప, ఇస్మాయిల్,రాము, జగదీష్,జమ్మన్న, ఆంజనేయులు, నాగరాజు,మల్దకల్, భూపతి నాయుడు, ప్రేమ్ రాజ్, రంగప్ప, తోక గోవింద్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సకాలంలో ఎకరూప దుస్తులు పంపిణీ చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వచ్చె విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు సకాలంలో ఏకరూప దుస్తులు అందించే విధంగా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కే.జి.బి.వి విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే ఉచిత ఏకరూప దుస్తుల విషయంలో మంగళవారం మధ్యాహ్నం కలక్టర్ తన ఛాంబర్ లో విద్యా శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు , కే.జి.బి.విల్లో చదువుకుంటున్న 40 వేల పైచిలుకు విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి కనీసం ఒక జత ఏకరూప దుస్తులు అందించే విధంగా వెంటనే చర్యలు ప్రారంభించాలని సూచించారు. యూనిఫారం కు అవసరమైన మేరకు బట్ట తెప్పించుకోవడానికి వెంటనే ఇండెంట్ పెట్టాలని సూచించారు. అదేవిధంగా చివరిసారి ఏ మహిళా సంఘాలకు అయితే యూనిఫారం కుట్టేందుకు ఇచ్చారో అవే సంఘాలకు ఆర్డర్ ఇవ్వాలని, ప్రతి విద్యార్థి కొలతలు తీసుకొని యూనిఫారం చక్కగా కుట్టే విధంగా చూడాలని గ్రామీణాభివృద్ధి శాఖ పి.డి ను ఆదేశించారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేనటికి కనీసం ఒక జత దుస్తులు ఇవ్వాలని మిగిలిన మరో జత పాఠశాలలు ప్రారంభం అయ్యాక ఇవ్వాలని సూచించారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, డి ఈ ఓ మొహమ్మద్ ఘని, గ్రామీణాభివృద్ధి శాఖ పి.డి. ఉమాదేవి, డి.పి.యం. అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్వి నాయకులు ముందస్తు అరెస్టు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి సభలు, ధర్నాలు, సమావేశాలు నిర్వహించరాదని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం సర్క్యులర్ జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆంక్షలు ఎత్తివేయాలని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బిఆర్ఎస్వి ఇచ్చిన పిలుపుమేరకు బిఆర్ఎస్వీ నాయకులను కల్వకుర్తి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బిఆర్ఎస్వీ నాయకులు హెచ్చరించారు, అరెస్ట్ అయిన వారిలో బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కిషోర్, రామకృష్ణ, నాగరాజు తదితరులు ఉన్నారు.

## హార్ట్ బైపాస్ సర్జరీ చేయించుకున్న ఎమ్మెల్యేను పరామర్శించిన డిప్యూటీ సీఎం



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో హార్ట్ బైపాస్ సర్జరీ చేయించుకున్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంగళవారం ఆస్పత్రికి వెళ్లి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణని పరామర్శించారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను మరియు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ భార్య డాక్టర్ అనురాధను అడిగి తెలుసుకున్నారు. వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని కోరుతున్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757